41

# "ఆయన సంకల్పము చొప్పున"

## (8:29, 30)

రోమా 8:28లో దేవుని సంకల్పాన్ని గూర్చిన పౌలు రెఫరెన్సు ఆ సంకల్పం యొక్క అవుట్‌లైన్ 29, 30 వచనాల్లో యిచ్చేలా ప్రేరేపించింది:

> ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యముగలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించేనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను.

ఈ వచనాలును, వీటివెంట వచ్చునవియు, John R. W. Stott వ్రాశాడు,

> ... దైవికమైన భవిష్యత్ జ్ఞానము మరియు భవిష్యత్ నిర్ణయమునుండి పూర్తిగా ఏదియు మనలను ఎడబాపనేరని ప్రేమవరకు ... పౌలుయొక్క గొప్ప ఆత్మ నడిపించిన మనస్సు ... గతపు నిత్యత్వంనుండి రానున్న నిత్యత్వం వరకు గల దేవుని ఏర్పాట్లను సంకల్పము నంతటిని ఊడ్చుకొంటూ పోయింది.[1]

### పోటీపడుతున్న లేఖన భాగం

రోమా 8:29, 30 మనం చదువ సిద్ధపడుతుండగా, "రోమా పత్రికలోని మిక్కిలి కష్టమైన లేఖన భాగాలలో ఒక దానిని" మనం సమీపిస్తున్నట్టు గ్రహించాలి.[2] ఎక్కువ దైవతత్వ శాస్త్ర వివాదానికి గురిచేయబడినవి ఆ రెండు వచనాలు. "[రోమా 8:28–30]లో చుట్టబడిన క్లుప్త భాగంకంటె క్రొత్త నిబంధనలో ఒకవేళ ఏ లేఖన భాగమును యింత ఎక్కువైన వివాదానికి గురికాలేదు"[3] అని Moses E. Lard వ్రాశాడు.

వచనాలు 29, 30 "కాల్వినిస్టు క్రీడుగా" రూపొందినట్టు కూడా Lard సూచించాడు. John Calvin యొక్క సిద్ధాంతంతో ఎరుకలేనివారికి,[4] మన మూలవాక్యానికి సంబంధించిన పలు సంగతులను రివ్యూ చేద్దాం:

- తాను రక్షించబోయే వ్యక్తులను దేవుడు ముందుగా ఎరుగు.
- రక్షించబడడానికి ఈ ముందుగా నిర్ణయించబడినవారు – వారిపట్ల ఏ యోగ్యత ఉన్నందున కాదు, కాని సర్వాధిపత్యపు ఆయన చిత్తం చొప్పుననే.

- రక్షించాలని ఎవరిని ముందుగా నిర్ణయించుకున్నాడో, నేరైన, ఎదురాడలేని పరిశుద్ధాత్మ పనివలన ఆయన వారిని పిలిచాడు. ఇది వారిని లేపింది (ఆత్మ సంబంధముగా అది వారిని బ్రదికించింది) విశ్వాసానికి వారిని రేపింది.
- వీరిని ఆయన రక్షించాడు (నీతి మంతులనుగా తీర్చాడు).
- రక్షింపబడడానికి వీరు చేసింది ఏదీలేని కారణాన, నశించిపోడానికి వారు చేయగలిగింది ఏదీలేదు. ఈలాగున, ప్రశ్న ఏదీ లేకుండ, (పరలోకమందు) ఏదో ఒక దినాన దేవుడు వారిని మహిమపరచుతాడు.

రోమా 8:28, 29కి ఈ దైవతత్వ శాస్త్రాన్ని నీవు పోల్చినట్టయితే, కాల్వినిస్టులతో ఈ లేఖన భాగం ఎందుకు ప్రజాభిమానాన్ని పొందిందో చూడగలవు. అదే సమయంలో, నీవు శ్రద్ధగా పోలికను చూచినట్టయితే, నీవు రెండు సత్యాలను గ్రహించుతావు. మొదటిది, కాల్వినిస్టులు కోరినట్టుగా ఆ లేఖన భాగం వ్రాయబడియుండలేదు. రెండు, వారు తమ థియోలజీని ఈ లేఖన భాగంతో ఎక్కువగా కలిపారు.

William Barclay వ్యాఖ్య గమనార్హమైనది: “ఈ లేఖన భాగము బహు తీవ్రంగా అపార్థం చేయబడింది. దీన్ని మనం ఎప్పుడైనా అర్థం చేసికోవాలనుకుంటే, పౌలు దీన్ని [లోతైన] ఫిలాసఫిగానో, థియోలజీగానో ఎన్నడూ భావించలేదన్న ప్రాథమిక వాస్తవాన్ని గ్రహించాలి.”[5] రోమా 8:29, 30లో, దేవుడు క్రైస్తవుల మేలు కొరకు సమస్తం సమకూర్చి జరిగిస్తాడన్న విషయాన్ని పౌలు కొనసాగిస్తున్నాడు (28 వచనం). ఆ హామి ఈ విధంగా వ్యక్తపరచబడింది:

- దేవుని (ప్లాన్) సంకల్పముంది.
- లోకం ఎంత గలిబిలిగా ఉన్నట్టు కన్పించినా, ఆ ఏర్పాటు యింకను పని చేస్తుంది. అది భంగము చేయబడదు – చేయబడనొల్లదు. అది కొనసాగుతుంది; అది నేరవేర్చబడుతుంది.
- ఈ విధంగా, ఆ (ప్లాన్) సంకల్పాన్ని పౌలు పాఠకులు అనుకూలపరచుకుంటే, వారు విజయశీలులౌతారు (37 వచనం చూడు).

ఆది క్రైస్తవులకు ఆలాటి అభయం కావలసిన అవసరముంది. అదే అభయం మనకూ కావాలి.

## ఆదరించు లేఖన భాగం (8:29, 30)

ఏది కాకపోయినా, రోమా 8:29, 30లోని పౌలు పద ప్రయోగంలో మనం పెనుగు లాడవలసియుంది. తాను ఎందుకు అలా వ్యక్తపరచుకున్నాడు? మన మూలవాక్యము యొక్క పరీక్ష దాన్ని మూడు భాగాలుగా విభజించుతుంది: గతంలో

దేవుడు ఏమి చేశాడు, ఆయన ప్రస్తుతం ఏమి చేస్తున్నాడు, మరియు భవిష్యత్తులో ఆయన ఏమి చేయబోతాడు.

**గతంలో**

ఎంతో కాలం క్రిందట దేవుడు ఏమి చేశాడో మన మూలవాక్యం మొదట నొక్కి చెప్తుంది. "దేవుడు ఎవరిని ముందుగా ఎరిగెనో" (29ఎ వచనం) అని అంటూ వచనం 29 ఆరంభమౌతుంది. "ముందుగా ఎరిగెనో" అనేది *ginosko* "ఎరుగుటకు" ఉపయోగించే బహు సాధారణమైన గ్రీకు పదం దానికి *pro* ("ముందు") అనేది ఉంది.

మన విశ్వాసంలోని అంతుపట్టని మర్మాలలో దేవుని భవిష్యత్ జ్ఞానము ఒకటి మానవుని స్వేచ్ఛాచిత్తంమీద తన ఉద్దేశాలను రుద్దకుండ (వాని తెలివితో జోక్యం పుచ్చుకోకుండ) ఫలానా కార్యం ఒకడు చేస్తాడన్న విషయాన్ని దేవుడు ముందుగా ఎలా తెలిసికొంటాడో గ్రహించడం మనకు బహు కష్టమౌతుంది. "అది సంభవిస్తుందని దేవునికి తెలిసియుంటే, ఆ మనిషికి నిజంగా స్వేచ్ఛా చిత్తముందా?" అని ఆశ్చర్యంగా ఉంటుంది. మామూలుగానే, మన మనస్సులకు సంఘర్షణగా ఉన్నట్టుగా అనిపించే రెండు భావాలను సమాధానపరచడానికి పౌలు ఏ ప్రయత్నమూ చేయలేదు.

మానవ స్వేచ్ఛా చిత్తమునందు, తాను కోరి తీసికొనే తన హక్కునందు పౌలు తేటగా నమ్మికయుంచాడు. రోమా పుస్తకంలో, వారు కావాలనుకున్నది చేయవచ్చు, కాదనుకున్నది నిరాకరించవచ్చునని గుప్తమైయున్నదానిని తన పాఠకులు నమ్మినట్లు పౌలు వారిని ప్రోత్సహించాడు (స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకొనడం). పత్రిక అంతటిలో (తరువాత అతడు తిమోతికి వ్రాసినట్టుగా) "మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము గలవారైయుండవలెనని దేవుడు యిచ్ఛయించుచున్నట్టు అతడు సూచించాడు" (1 తిమోతి 2:4; నొక్కి చెప్పింది నాది; అపొస్తలుల కార్యములు 10:34, 35; 2 పేతురు 3:9బితో పోల్చి చూడు). ఏదికాకపోయినా, రోమా 8:29లో, ఒక భావంలో, ఎవరు పిలువబడతారో, నీతిమంతులుగా తీర్చబడతారో, మహిమపరచబడతారో దేవునికి ముందుగానే తెలుసునన్నట్టు అతడు చెప్పాడు. దేవుని భవిష్యత్ జ్ఞానము మానవ స్వేచ్ఛా చిత్తం జోలికి పోకుండను, మానవ బాధ్యతను రద్దు చేయకుండను ఉన్నట్టు ఎరగడం పౌలుకు చాలు.

ఏదియెలాగున్నా, ఈ రెండు బైబిలు సత్యాలను సమన్వయం చేయ ప్రయత్నించడం అవసరమైనట్టు మనలో ఎక్కువ మంది ఫీలౌతారు. ఒక్క అవకాశమేమంటే, ప్రత్యేకించిన వ్యక్తులు రక్షింపబడడాన్ని దేవుడు ముందుగా చూడలేదు. గాని ఒక రకమైన వ్యక్తులు రక్షింపబడతారని ఆయన ఎరుగును. అంటే, రక్షింపబడే గుంపును, నశించిపోయే గుంపును ఆయన ముందుగా చూచాడు. రక్షింపబడినవారిలో లేక నశించినవారిలో ఉండడానికి ప్రతివ్యక్తి నిర్ణయించుకుంటాడు లేక తీర్మానించుకుంటాడు.




Jimmy Allen ఈ స్థితిని ఈ విధంగా సంగ్రహం చేశాడు: "తన పిల్లలు విధేయులై ఉంటారని కాదు, కాని విధేయులైనవారు తన పిల్లలైయుంటారని దేవుడు ముందుగా నిర్ణయించాడు."[6]

వచనం 30లోని "పిలువబడినవారు" అనే పదం తరచుగా ఈలాటి పంథాతో ముడి వేయబడుతుంది: "మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను" (30ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). "పిలిచెను" అనేది *kaleo* ("పిలుచు") అనేదాని aorist రూపమైయుంది. కొలొస్సయులు "ఒక్క శరీరముగా పిలువబడినట్లు" పౌలు వారికి చెప్పాడు (కొలొస్సయులకు 3:15). "ఒక్క శరీరము అనేది" సంఘం (కొలొస్సయులకు 1:18). "సంఘం" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *ekklesia*, అది *kaleo* ("పిలుచు") అనే రూపంతో *ek* ("వెలుపలికి") అనే దానితో కలుపబడింది. *Ekklesia* ఆత్మసంబంధమైన చీకటిలోనుండి దేవుని వెలుగులోనికి పిలువబడినవారిని సూచిస్తుంది (1 పేతురు 2:9 చూడు). పౌలు ఎఫెసులోని సంఘానికి వ్రాసినప్పుడు, సంఘము దేవుని నిత్యసంకల్పంలోని భాగమైయున్నట్టు తేటపరచాడు (ఎఫెసీయులకు 3:10, 11, 21 చూడు). అందువలన దేవుడు ముందుగా చూచిందేమంటే, రక్షింపబడే జనులు, "సంఘమని" తెలియబడే పిలువబడిన గుంపును – అని మనం తీర్మానించవచ్చు. ప్రభువు సంఘములో ఒకడు సభ్యుడైయుంటాడా లేదా అనేది తిరిగి ప్రతి ఒక్క వ్యక్తికి సంబంధించినదైయుంటుంది.




సహాయకరమైన ఆలోచన "ఎరుగుట" (*ginosko*) అనే పదం మీద ఆధారపడి

ఉంది. అంటే, “తరుచుగా ‘ఎరిగే’ వ్యక్తికిని, ఎరుగబడే కర్మకును మధ్యగల సంబంధాన్ని సూచిస్తుంది.”[7] రోమా 8:29లో “ఆయన [దేవుడు] ఎవరిని ముందుగా ఎరిగెనో [ఎవరిని ఆయన ముందుగా ఎరిగి ప్రేమించెనో]” అని AB అంది. నొక్కి పలికింది “ముందుగా ఎరిగెనో” అనేదాని మీద గాక ఎవరిని అనేదాని మీదనని చెప్పబడింది ఆయన చేయడానికి ఏమి సంకల్పించాడో వారిని ఆయన ముందుగా ఎరిగాడు: తన సృష్టితో వ్యక్తిగతమైన సంబంధం కలిగియుండాలనే నిర్ణయంతో దేవుని సంకల్పం ఆరంభమయ్యింది!

ఇప్పుడే అవుట్‌లైన్ చేయబడిన పంథాను నేను బైబిలు ఉపదేశకులకు సిఫారసు చేస్తున్నా. మూలవాక్యము యొక్క డిమాండ్‌ను యిది సంతుష్టిపరచుతోంది. వేరే చోటనున్న బైబిలు ఉపదేశంతో యిది పొందిక కలిగియుంటుంది, ఎక్కువమంది విద్యార్థులకు అర్థమౌతుంది. అదే సమయంలో, “ఏ వ్యక్తులు సువార్తను అంగీకరిస్తారో ఎవరు నిరాకరిస్తారో దేవుడు ముందుగా ఎరిగితే ఏమౌతుంది?” అనే ప్రశ్నతో ఉపదేశకులు పెనుగులాడడంవలన విలువ ఉండవచ్చు. దేవుని సర్వజ్ఞతయందు మనం నమ్మికయుంచినట్టయితే (ఆయన సర్వమును ఎరిగినవాడనే వాస్తవం), ఆయన అలా కావాలని కోరుకున్నట్టయితే ఆయన ఎరుగగలడనే అవకాశాన్ని మనం గుర్తింపవలసియుంటుంది (అపొస్తలుల కార్యములు 18:10ని ఆలోచించు).

అందులో చిక్కబడియున్న వ్యక్తుల స్వేచ్ఛా చిత్తంలో జోక్యం పుచ్చుకోకుండ ఆయన అలాటి సంగతులు ఎరుగగలుగుతాడు అనే ప్రశ్న కొందరికి పట్టింది. దేవుని భవిష్యత్ జ్ఞానాన్ని గూర్చి నాకు తెలియనిది ఎంతో ఉంది కాని, ఆ ప్రశ్నకు జవాబు అవును అని మాత్రం నేను ఒప్పింపబడ్డాను. ఇంతకు ముందు పాఠంలో, అందులో చిక్కుబడియున్న వ్యక్తియొక్క స్వేచ్ఛా చిత్తంతో జోక్యం పుచ్చుకోకుండా ఆ సంభవం జరిగిన పిమ్మట దాన్ని గూర్చి మనం ఎరుగగలమని నేను తెలిపాను. ఆలాగే, ఒక వ్యక్తి యొక్క కోరుకునే స్వాతంత్ర్యాన్ని తీసివేయకుండ ఒక విషయం అది జరుగక ముందే దేవుడు ఎరుగగలడు.

James Bentley నాకొక ఉదాహరణనిచ్చాడు.[8] తన మనుమరాలితో కలిసి అతడు వీడియో టేపులోని చిన్న పిల్లల మూవిని చూస్తున్నాడట. ఆ మూవి తనకు కంఠత అయ్యే అన్నిసార్లు ఆ చిన్న పిల్ల దాన్ని చూచిందట. ఆ పాత్ర తన మాటలను చెప్పక ముందే ఆ మాట ఆమె చెప్పుతుంది మరియు తరువాత ఏమి జరుగుబోతుంతో కూడా ఆమె తన తాతకు తెలుపుతుందట. “తరువాత ఏమి రాబోతుందో నా మనుమరాలు ఎరిగినంత మాత్రాన, తరువాత వచ్చేదానికి ఆమె బాధ్యురాలు కాదు” అని James చెప్పాడు. తరువాత అతడు చిరునవ్వువేసి, “దేవునికి సంబంధించినంతమట్టుకు, ఆయన వీడియోను ముందుగానే చూచాడు” అని అతడు చెప్పాడు.

అభిమానంచే కథను చెప్పే స్నేహితుడు నీకున్నాడా? (వందవసారి!) అతడు తన కథను చెప్ప మొదలుపెట్టినప్పుడు, తరువాత అతడు ఏమి చెప్పబోతున్నాడో నీకు తెలిసిపోతుంది – అయితే అతడేమి చెప్పుతున్నాడో దానికి నీవు బాధ్యుడవు కాదు, కేవలం దాని అర్థమేమంటే, నీవు అంతకు ముందే దాన్ని విన్నావు. అంతే, ఈలాటి

పోలికలన్నీ సరిపోవనుకో, అయితే ఏమి సంభవిస్తుందో దానితో జోక్యం లేకుండ ఏమి జరుగనైయుందో ముందుగా ఎరుగుట సాధ్యమౌతుందనే భావాన్ని కనీసం యివి ఉదహరిస్తాయి.

నేను మరల అంటున్నా: దేవుని భవిష్యత్ జ్ఞానాన్ని గూర్చి నేను, నీవు గ్రహించలేనిది ఎంతో ఉంది. ఏదియెలాగున్నా, ఆయన భవిష్యత్ జ్ఞానాన్ని గూర్చి కొన్ని గొప్ప సత్యాలను మనం అర్థం చేసికోగలం. దేవుడు మానవ జాతిని సృజించక ముందే ఆయన మన భవిష్యత్తులోనికి చూచాడు. మానవ పతనాన్ని ఆయన చూచి, మానవ విమోచనకై ఆయన తన సంకల్పాన్ని ఏర్పాటు చేశాడు. ఆ సంకల్పానికి కేంద్రంలో క్రీస్తువారి సిలువ మరణం, ఆయన్ను మహిమపరచడం, సంఘ స్థాపన అనేవి ఉన్నాయి (అపొస్తలుల కార్యములు 2:23; ఎఫెసీయులకు 3:10, 11, 21 చూడు). దీన్ని మనం ఎక్కువ వ్యక్తిగతంగా వీక్షించుదాం: దేవుడు మనలను, మన ఆత్మ సంబంధమైన అవసరతను చూచి, మనకొరకు ముందు జాగ్రత్తను తీసికొన్నాడు. ఆయన భవిష్యత్ జ్ఞానాన్నిబట్టి మనం దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప బద్ధులమైయున్నాం!

మూల వాక్యంలో మనం ముందుకుసాగితే, "తన భవిష్యత్ జ్ఞానానికి సంబంధించి [ముందుగా తన సంకల్పమునందు], దేవుని ఉద్దేశమేమి?" "ఆయన ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తమ కుమారునియొక్క [*eikon*] సారూప్యముగలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" (రోమా 8:29ఎ, బి). "ముందుగా నిర్ణయించెను" అనేది *proorizo* నుండి తర్జుమా చేయబడింది *(pro* ["ముందు"] మరియు *horizo* ["ఒక హద్దును నియమించుట"].[9] అంటే "ముందుగా నిర్ణయించుట." "సారూప్యము కలవారగుట" అనేది *summorphos* నుండి *(sun* ["తో"] మరియు *morphe* ["రూపము"]). ఒకనికి ఉండే "రూపమే" మరి యొకనికి ఉండడాన్ని ఈ పదం సూచిస్తుంది. రోమా 8:29ని మనస్సులో క్రింద గీతగియ్యి. తరములలోగుండా దేవుని ఉద్దేశం యేసువంటి ప్రజల గుంపును సృజించడమైయుంది.

మానవజాతి దేవుని స్వరూపమందు నిర్మించబడ్డారు (ఆదికాండము 1:26 చూడు); అయితే, పాపమునుబట్టి, ఇది పగిలిపోయిన రూపం, చెదరగొట్టబడిన రూపమైయ్యింది. అప్పుడు యేసు ఈ లోకానికి అవతరించారు. యేసు "అదృశ్య దేవుని స్వరూపియైయున్నారు" (కొలొస్సయులకు 1:15; 2 కొరింథీయులకు 4:4 చూడు). "ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు" (హెబ్రీయులకు 1:3). ఇప్పుడు, ప్రతి క్రైస్తవుడు, యేసువలె మారాలని పోటిపెట్టబడ్డాడు (ఫిలిప్పీయులకు 2:5; 1 పేతురు 2:21; ఎఫెసీయులకు 1:4 చూడు). "తన కుమారునియొక్క కుటుంబ పోలికను వారు ధరించాలని దేవుడు కోరుకున్నాడు" అంటూ Phillips' అంటుంది. విధానము ఈ జీవిత కాలంలో ఆరంభమై క్రీస్తు ప్రభువు ప్రత్యక్షమైనప్పుడు శిఖరాగ్రం చేరుకుంటుంది. "... ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింప చేయుచు, మహిమనుండి అధిక మహిమ పొందుచు, ప్రభువగు **ఆత్మ**చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీయులకు 3:18). "ఆయన ప్రత్యక్షమైనప్పుడు, ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని

యెరుగుదుము” అని యోహాను అన్నాడు (1 యోహాను 3:2).

“తన కుమారుడు అనేక సహోదరులలో[10] జ్యేష్ఠుడగునట్లు” అంటూ మన మూల వాక్యము కొనసాగుతుంది (29ఎ వచనం). “జ్యేష్ఠుడు” అనేది *prototokos* నుండి (*protos* [“మొదట”] మరియు *tikto* [“పొందుట”]). బైబిలు కాలాల్లో, జ్యేష్ఠ కుమారునికి ప్రియమైన స్థానం[11] ఉండేది. “జ్యేష్ఠుడు” అంటే కాలక్రమంలో తొలివాడు మాత్రమేగాక, ప్రాముఖ్యతలోను తొలివాడైయుంటాడు. అందువలన, అనేక సహోదరులలో “క్రీస్తు మొదటివాడును మిక్కిలి ఘనమైనవాడునైయున్నట్టు” NIrV అంటుంది.

ఆయన నిత్య సంకల్పంలో, మహా గొప్ప ఆత్మసంబంధమైన కుటుంబంలో యేసు ముందుగా పోయి ఇతరుల రాకను తెలియజేయువాడుగా దేవుడు ముందుగా నిర్ణయించాడు. ఆ యింటిలో (సంఘములో; 1 తిమోతి 3:15), దేవుడు మనకు తండ్రి, యేసు మనకు “పెద్ద అన్న,” మరియు మనము అన్నదమ్ములము అక్కచెల్లెండ్రమైయున్నాం. మనలను “సహోదరులని” పిలవడానికి ఆయన (క్రీస్తు) ఎంత మాత్రమును “సిగ్గుపడ లేదంటే” ఎంత అద్భుతమైన విషయమో (హెబ్రీయులకు 2:11).

**ప్రస్తుతమందు**

ఆదాము, హవ్వలను నిర్మించక ముందే దేవుడు ప్లాన్‌వేసి సంకల్పించినది యిది. ఆ [ప్లాన్ను] ఏర్పాటును ఆయన ఎలా కొనసాగించాడు, ఆయన ప్రస్తుతం ఏమి చేస్తున్నాడు? పౌలు యిలా అన్నాడు, “మరియు ఆయన ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను” (రోమా 9:30ఎ) “మన ప్రభువువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడని” వేరొక చోట పౌలు చెప్పాడు (1 కొరింథీయులకు 1:9). “పిలువబడినవారు” అనే మాటను మనం ముందుగానే చర్చించుకున్నాం. ఇంకా కొంత నోట్సు యివ్వవలసియుంది.

ప్రతి ఒక్కరిని దేవుడు పిలిచే (ఆహ్వానించే) దానిలో ఒక అర్థం ఉంది. యేసు యిలా అన్నాడు, “ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును” (మత్తయి 11:28; నొక్కి చెప్పింది నాది). దేవుడు సువార్త ద్వారా పిలుస్తాడని పౌలు అన్నాడు 2 థెస్సలొనీకయులకు 2:14 సువార్త అందరికి (మార్కు 16:15). విషాదకరంగా, సువార్త వినే ప్రతి ఒక్కరు ఆ పిలుపుకు లోబడరు (రోమా 10:16, 17 చూడు). దేవుని పిలుపుకు విశ్వాసపు విధేయత ద్వారా అవును అని చెప్పినవారికే “పిలువబడినవారు” అని అర్థముంది (రోమా 1:6; 1 కొరింథీయులకు 1:24; యూదా 1; ప్రకటన 17:14లను చూడు).

నేడు, దేవుడు జనులను సువార్త ద్వారా పిలుస్తున్నాడు – అయితే ఆయన యింకా ఏమి చేస్తున్నాడు? “ఎవరిని పిలిచెనో [విశ్వాసంతో ప్రత్యుత్తరమిచ్చిన] వారిని నీతిమంతులుగా తీర్చెను” అని మనం చదువుదాం (30బి వచనం). మన పఠనంలో యిప్పటికే “నీతిమంతులుగా తీర్చడం” అనే ప్రయోగం బాగుగా ఎరిగినదైయుండాలి. పాపులను “నీతిమంతులుగా తీర్చే” దేవుని ఆధారాన్ని స్థాపించడానికి పౌలు రోమీయులకు వ్రాసిన

పత్రికలో దాదాపు సగాన్ని ఉపయోగించాడు. "నీతిమంతులుగా తీర్చెను" అనే పదాన్ని నీవు చదివినప్పుడు, యింతవరకు దాన్ని గూర్చి మనం పఠించిన అద్భుతమైన ఆ సత్యాలను నీ మనస్సులో రివ్యూ చేయి. సిలువనుబట్టి, విశ్వసించిన మనలను దేవుడు నీతిమంతులుగా ఎంచుతాడు!

**భవిష్యత్తులో**

వచనం 29లో పౌలు దైవికమైన కార్యక్రమపు అయిదు లింకులున్న వరుసను వర్ణించనారంభించాడు. మనం మొదటి నాలుగింటిని చూచాం: భవిష్యత్ జ్ఞానము, భవిష్యత్ నిర్ణయము, పిలుచుట, నీతిమంతులనుగా తీర్చుట. ఈ గొలుసులోని అయిదవ లింకు కొరకు మనం సిద్ధంగా ఉన్నాం: "ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను" (30సి వచనం).

"మహిమపరచెను" అనేది భూతకాలంలో ఉన్నందున (aorist కాలం గ్రీకులో), మహిమోన్నతుడైన దేవుని పిల్లలుగా మనమిప్పుడు ప్రతిబింబపు మహిమను అనుభవిస్తున్నాం (2 కొరింథీయులకు 3:18; 1 పేతురు 1:8 చూడు). ఏదియెలాగున్నా, క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, మనయెడల "ప్రత్యక్షం కాబోయే మహిమ" పౌలు మనస్సులో ఉన్నట్టు సందర్భం సూచిస్తుంది (రోమా 8:18; 17, 21 వచనాలను చూడు). "మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతోకూడ మహిమయందు ప్రత్యక్ష పరచబడుదురు" (కొలొస్సయులకు 3:4; 1 పేతురు 1:7 చూడు). భవిష్యత్తులో జరుగుబోయేది పౌలు మనస్సులో ఉన్నట్టయితే, అతడు, భూతకాలాన్ని ఎందుకు ఉపయోగించాడు? "ప్రవచనపు గతము" అని పిలువబడేదాన్ని అతడు ఉపయోగించి యుండవచ్చు. "దానివలన భవిష్యత్తునుగూర్చి చెప్పబడిన సంఘటన ఎంత నిశ్చయంగా జరుగుతుందంటే, దాని నెరవేర్పు ముందుగానే జరిగిపోయినట్టు అది వర్ణింపబడింది."[12]

నీతిమంతుడుగా తీర్చబడిన ప్రతి వ్యక్తి చిరకాలం మహిమపరచబడతాడని, నశించిపోయేదానికి ఎవరికి అవకాశంలేదని పౌలు అంటున్నాడా? లేదు. దేవునికి ఒక సంకల్పముందని పౌలు అంటున్నాడు – ఒక నిత్యత్వపు నమూనా – అది జరిగింప బడుతుంది. వ్యక్తులుగా, ఆ ఏర్పాటును అనుసరించి దానిలో భాగమైయుండవచ్చు, ఉండకపోవచ్చు.

- దేవుని పిలువును అంగీకరించవచ్చు లేక అలక్ష్యం చేయవచ్చు.
- విశ్వాసంవలన నీతిమంతులముగా తీర్చబడవచ్చు, లేదా విమోచింపబడనివారముగా నిలిచిపోవచ్చు.
- మనం నీతిమంతులముగా తీర్చబడిన మీదట, ఆత్మానుసారంగా జీవించవచ్చు లేక శరీరానుసారముగా జీవించి నశించిపోవచ్చు (రోమా 8:13 చూడు).

వ్యక్తులుగా నీవు నేను దేవుని సంకల్పంలో మన జీవితాలను తగినట్టు

అమర్చుకున్నా, అమర్చుకోకపోయినా, దాని నెరవేర్పును ఏదియు బాధించదు. దాని ఉద్దేశము ఏ వ్యక్తి యొక్క పిచ్చి తలంపులమీదను ఆధారపడదు. ఆయన సంకల్పము నెరవేర్చబడుతుంది. పిలుపునకు కొద్దిమంది మాత్రమే ప్రత్యుత్తరమిచ్చినా నెరవేర్చబడుతుంది ఎక్కువమంది యిచ్చినా నెరవేర్చబడుతుంది. దేవుని సంకల్పము నిర్ణయించబడింది నిశ్చయమైయింది. ఆ వ్యక్తి స్థితి, తత్తరపాటుతో నిండియున్న లోకంలో ఆదరణకు యిది గొప్ప మూలాధారమై ఉంది. విశ్వానికి అర్థము మరియు ఉద్దేశము ఉన్నాయి. దేవుని ఏర్పాటు మరియు ఉద్దేశం యొక్క విజయంతో కూడిన ముగింపు దిశగా రద్దుపరచలేనిదిగా సాగిపోతుంది.

## ముగింపు

ముందు భాగంలో, గుర్తించినట్టుగానే, రోమా 8:29, 30 అనే మూల వాక్యం వివాదంతో చుట్టబడింది. ఏదియెలాగున్నా, Douglas J. Moo చెప్పినట్టు,

> … పౌలు యొక్క మెయిన్ పాయింట్ దృష్టినుండి తొలిగిపోకూడదు. అదేమంటే, దేవునికి ఆయన నిలబెట్టే సంకల్పం ఒకటుంది, మన భవిష్యత్ మహిమకు అది మెండుగా ఏర్పాటు చేసింది. ఈ మూలవాక్యంనుండి దైవతత్వ శాస్త్రపు ప్రశ్నతో బయటికి రమ్మని ఆయన కోరడంలేదు కాని మనయందు దేవుడు ఆరంభించిన సత్క్రియను క్రీస్తు యేసు దినమున నిజముగా దాని ముగింపుకు తెస్తాడనే సరిక్రొత్త నమ్మికతో రమ్మని ఆయన కోరుతున్నాడు (ఫిలిప్పీయులకు 1:6).[13]

దేవుని సంకల్పం నెరవేర్చబడుతుంది. ఆ సంకల్పాన్ని సద్వినియోగం చేసికొంటావా లేదా అనేదే ప్రశ్న. నీవు ఆలాగు యింతవరకు చేసికొనకపోయినట్టయితే, నేడే నీవు ప్రభువునకు లోబడమని నిన్ను బతిమాలుతున్నాను (యాకోబు 4:7ఎ; మార్కు 16:16; ప్రకటన 2:10). నీవు కూడా ఈ నమ్మికను కలిగియుండగలవు!

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

దేవుడు తన ఏర్పాట్లను సంకల్పాన్ని ఎలా నెరవేర్చుకుంటాడో నీవు ఉదహరించగోరితే, యిర్మీయా 29:10–14ను నీవు ఉపయోగించుకోవచ్చు.

---

సూచనలు

[1]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 246. [2]Jimmy Allen, *Survey of Romans*, 4th ed., rev. (Searcy, Ark.: By the author, 1973), 82. [3]Moses E. Lard, *Commentary on Paul's Letter to Romans* (Lexington, Ky.: N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 279. [4]John Calvin (1509-1564) ఫ్రెంచి థియెలాజియన్ ప్రొటెస్టాంట్ సంస్కరణలో కీలకమైన వ్యక్తి. అతని రచనలు సంస్కరణలను రూపుదిద్దడంలో బహుగా

ప్రభావం చూపాయి. [5]William Barclay, *The Letter to the Romans,* rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 114. [6]Allen, 82. [7]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 346. [8]James Bentley, remarks following a Bible class, 5 December 2003. [9]Vine, 165. [10]"సహోదరులారా" అని సాధారణ భావంతో వాడబడింది క్రీస్తునందు సోదర, సోదరీలను సూచిస్తుంది.

[11]ఉదాహరణకు స్వాస్థ్యంలో రెండు భాగాలు పొందుతాడు (ద్వితీయోపదేశకాండము 21:17 చూడు). [12]F. F. Bruce, *The Letter of Paul to the Romans,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 168. [13]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 271.